మినీ కథ

# అతను వస్తాడు

-బి. కనకదుర్గ

లేలేత భానుకిరణాల వేడిమి కిటికీలోంచి కళ్ళమీద పడగానే కళ్ళు విప్పింది నీరజ. అతను వస్తాడు - మెలకువ రాగానే మొదట వచ్చిన ఆలోచన అది. ఏం చెప్తాడో? పక్కకు తిరుగుతూ అనుకుంది. ఈ రోజు ఆదివారం. రెండో ఆలోచన - ఆఫీసుకు వెళ్ళక్కరలేదు. హమ్మయ్య అనుకుంది. ముందు కాఫీ తాగాలి, కాఫీ గుర్తుకు రాగానే ఒక్క ఉదుటున లేచింది.

హాయిగా రిలాక్స్‌డ్‌గా కుర్చీలో కూర్చుని కాఫీ తాగుతూ మళ్ళీ అనుకుంది నీరజ - అతను వస్తాడు, వస్తే ఏం చెబుతాడు? నీరజ గుండె ఒక్క నిముషం దడదడలాడింది. నిన్నే బజారులో కనిపించాడు. రిక్షాకోసం ఎదురుచూస్తూ నిలబడి ఉంది.

రవి స్కూటరు మీద అటు వెడుతూ ఆగాడు. ఎప్పటిలా నవ్వుతూ పలకరిస్తూ, "మా ఇంటికి రావడంలేదే? అన్నట్టు మిమ్మల్ని కలవా లనుకుంటున్నాను. మీతో ముఖ్య విషయం చెప్పాలి, రేపు మీ ఇంటికి వస్తాను. ఉంటారు కదూ?" తనకు సమీపంగా వచ్చి చిన్నగా చెప్పి హడావిడిగా వెళ్ళిపోయిన అతన్నే చూస్తూ నిలబడిపోయింది.

ఏం చెప్తాడు? కాఫీ కప్పు కింద పెడుతూ అనుకుంది. 'నిన్ను పెళ్ళి చేసుకుంటాను' అని అంత తేలిగ్గా చెప్పేయగలడా? ఇది సినిమా కాదు కదా. మరేం చెప్తాడు? అదే చెప్తాడు. చిన్నగా నవ్వుకుంది నీరజ. లేచి అటూ ఇటూ తిరిగింది. ఏదో టెన్షనుగా ఉంది. ఏ పని చేయలేకపోతున్నది. ముందు కాస్త నీటుగా ఉండాలి, స్నానం చేద్దామని వెళ్ళింది.

నీరజ మధ్య తరగతి కుటుంబంలో పుట్టింది. దేవుడు అంద మిచ్చాడు. మంచి తెలివితేటలు కలది కావడంవల్ల తండ్రికి పెద్ద కష్టం కల్గించకుండానే డిగ్రీలు సంపాదించుకుంది. పెళ్ళి సమస్యగా అవుతుందేమో అని తండ్రి అనుకోకుండానే, కొంతమంది పెళ్ళికొడుకులు నీరజను కట్నం లేకుండానే పెళ్ళి చేసుకోవటానికి సిద్ధపడ్డారు. అందులో రెండు వేలు సంపాదించుకుంటున్న ఒక ఉద్యోగస్థుడి సంబంధం అందరికీ నచ్చింది.

నీరజ ఆలోచనలు వేరుగా ఉన్నాయి. నీరజకు డబ్బుగల స్నేహితులు చాలామంది ఉన్నారు. వారు ధరించే ఖరీదైన చీరలు, నగలు చూసి అవి తన ఒంటిమీద ఉంటే, ఎలా మెరిసిపోతానో అని ఊహించుకుని కలలు కంటూ ఉంటుంది. తను చేసుకోబోయేవాడికి ఒక మేడ, కారు, నగలు, చీరలు కొనగల స్తోమత మినిమం క్వాలిఫికేషన్సుగా పెట్టుకుని అందరినీ కాదని, టెంపరరీగా ఒక ఉద్యోగంలో చేరి తల్లితండ్రులకు దూరంగా వేరే ఒక ఊళ్ళో తెలిసిన వాళ్ళింట్లో ఒక రూములో ఉంటున్నది. ఇక్కడే రవితో స్నేహం ఏర్పడింది.

రవి నీరజ చిన్ననాటి స్నేహితురాలు రాధ అన్న. చాలా ధనవంతులు. నీరజ ఊహలకు సరిపడ్డట్టుగా ఉన్నాడు. డబ్బు తెచ్చిన అందం, స్టైలు ఉన్నాయి. బిజినెస్‌లో తండ్రికి సహాయంగా ఉంటున్నాడు. రాధ కోసం వెళ్ళే నీరజకు రవి కూడా మంచి స్నేహితు డయ్యాడు. నీరజ అందం, తెలివి అతన్ని ఆశ్చర్యపరుస్తూ ఉండేవి. ఎన్నోసార్లు పొగిడాడు కూడా. అతని చూపులకు అర్థాలను వెతుక్కుంటూ ఎప్పుడో ఒకప్పుడు 'నన్ను పెళ్ళి చేసుకోవా' అని అడగడా - అనుకునేది.

తలుపు తట్టిన శబ్దాన్ని విని జడల్లుకుంటున్న నీరజ ఒక్క పరుగులో తలుపు తెరిచింది. ఎదురుగుండా రవి చేతిలో పెద్ద బ్రౌను కలరు కవరు ఉంది. "రండి రండి" ఆహ్వానించింది నీరజ.

"వెళ్ళిపోవాలండి, మిమ్మల్ని స్వయంగా పిలవాలని వచ్చాను." లోపలికి అడుగు పెడుతూ అన్నాడు. "నెక్స్ట్ సండే పెళ్ళి."

"ఎవరిది?"

"నాదే." నవ్వుతూ గబగబా పెద్ద కవరులోంచి శుభలేఖ తీసి ఇచ్చాడు.

శుభలేఖలోవి ఏవీ నీరజకు కనిపించడంలేదు. నీరజ ముఖంలో భావాలు ఏమీ కనిపించకుండా ముఖానికి అడ్డంగా ఉన్న ఆ పెద్ద శుభలేఖ తన్ను రక్షించింది.

"వస్తానండి. మీరు తప్పకుండా రావాలి." రవి చెప్పేసి వెళ్ళిపోయాడు. ★

SUGUNA సుగుణ
వ్యవసాయమునకు




తయారుచేయువారు:
శబరి ఫౌండ్రి
707, అవినాశి రోడ్డు,
కోయంబత్తూరు-641 018
ఫోన్: 25517 & 25518
వివరములకు సంప్రదించండి ;
శ్రీ రామకృష్ణ కార్పొరేషన్
6, ఎల్లిఆలు చెట్టి వీధి, మద్రాసు -600 001 ఫోను : 21110 - 30401
బ్రాంచి : దొరస్వామి అయ్యంగార్ రోడ్, చిత్తూరు (A.P.)
ఫోన్ : 2985 & 2661
బ్రాంచి : S.M. మోడి, కమర్షియల్ కాంప్లెక్స్, కర్బాలా మైదాన్,
M.G. రోడ్, సికింద్రాబాద్-500 003 (A.P.) ఫోన్ : 825291

తెల్లమచ్చలకు చికిత్స

తెల్లమచ్చలు నివారణ అసాధ్యమైనదేమీ కాదు. అన్ని వ్యాధుల మాదిరిగానే సకాలంలో సరైన చికిత్స జరిగితే ఇవి కూడా నివారించ బడతాయి. మేము నిరంతర పరిశోధన ఫలితంగా తెల్ల మచ్చల నివారణలో కృతార్థులమైనాము. ఈ ఔషధం శక్తివంతమైనది మరియు సమర్థవంతమైనది. ఇది ఉపయోగించిన వెంటనే చర్మం రంగులో మార్పు ప్రారంభమవుతుంది. సమూలంగా వ్యాధి నాశనం చేయబడి చర్మం యొక్క సహజమైన రంగు త్వరలోనే వచ్చేస్తుంది. ఇతర వైద్యాలతో మీరు విసిగిపోయారా ఒక్కసారి మా మందు వాడి చూడండి మీరే సంతృప్తి చెందుతారు. మీ వ్యాధియొక్క పూర్తి వివరాలు మాకు వ్రాయండి సలహా లేదా వైద్యం కోసం అడగండి. ప్రత్యేక పరిజ్ఞానం మరియు సమాచారం కొరకు "ల్యూ కోడెర్మా ట్రీట్ మెంట్" అనే ఉచిత పుస్తకం కొరకు మాకు వ్రాయండి.
SHRI AYURVEDIC PHARMACY (AP/51 )
P.O. KATRI SARAI (GAYA)

పెండ్లికి ముందు, తరువాత
తెల్లమచ్చలకు వైద్యం
మొహమాటం, భయం కారణంగా మీ బలహీనతలు కప్పిపుచ్చుకోకండి. అది మీ వివాహ జీవితంలో సుఖశాంతులను దూరం చేస్తుంది. సకాలంలో సరైన సలహా లేదా వైద్యం ద్వారా కోల్పోయిన మీ యవ్వనం, శక్తి తిరిగి పొందండి. మా ప్రత్యేక చికిత్స యొక్క అరుదైన భస్మము, రసాయనాలు మరియు హెర్బోమినరల్స్ ద్వారా మీ శరీరాన్ని దృఢంగా చేసుకోవడం వల్ల వివాహ జీవితపు యొక్క నిజమైన ఆనందాన్ని పొందండి. మీ వ్యాధి యొక్క పూర్తి వివరాలు వ్రాసి ఉచిత వైద్య సలహా లేదా చికిత్స పొందండి. "ఆనందమయమైన వైవాహిక జీవనం" అనే పుస్తకం ఉచితంగా పొందుటకై మాకు వ్రాయండి.
SHRI AYURVEDIC PHARMACY (AP/GR )
P.O. KATRI SARAI (GAYA)